www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

సంపుటి - 3   సంచిక -247   బుధవారం10 డిసెంబర్ 2025   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజీలు -8 వెల - 3/-   01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో

# అందరి భాగస్వామ్యం

### ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం





**హైదరాబాద్,డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే..**మిగతాది 2లో...**

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

### మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన

### ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ

### స్వాగతించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. **2లో...**

## ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

### ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

### పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు

### ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో



న్యూఢిల్లీ,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు**మిగతాది 2లో...**

## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు

### ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్



హైదరాబాద్,,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది.**మిగతాది 2లో...**

## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

### : లోక్‌సభలో రాహుల్ గాంధీ

ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న రాహుల్

ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ

దేశంలోని వ్యవస్థలను ఆర్‌ఎస్‌ఎస్ కబ్జా చేస్తోందని వ్యాఖ్య



న్యూఢిల్లీ,డిసెంబర్: 9
ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర

## రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

### రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు

### సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు



హైదరాబాద్,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు.**మిగతాది 2లో...**



## తిరుమల పరకామణి చోరీ కేసు హైకోర్టుకు మరో నివేదిక సమర్పించిన సీఐడీ

అమరావతి,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
తిరుమల పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మరో నివేదికను హైకోర్టుకు సీఐడీ సమర్పించింది. తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై సీఐడీ అదనపు నివేదికను వేసింది.**మిగతాది 2లో...**

## సినీ పరిశ్రమలకు అండదండలు

### అన్ని రకాల సౌకర్యాల కల్పనకు సిద్ధం

### సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి**మిగతాది 2లో...**

## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

### అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం

### 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి

### ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో **2లో...**

## తెలంగాణలో చలి పంజా..

### గణనీయంగా పెరిగిన చలి తీవ్రత

### సాధారణంకంటే కనిష్టం నమోదు



హైదరాబాద్,,**డిసెంబర్: డిసెంబర్: 9 ప్రజావినికిడి,**తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉషో?గ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.
**మిగతాది 2లో...**

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

(మొదటి పేజి తరువాయి)

ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026–29)
మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

## ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత

(మొదటి పేజి తరువాయి)

ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ్÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

### ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)

ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.
చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.
ఈ సందరరేగా కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు.
1. సీఈసీ స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?2. ఎస్ఐఆర్ ప్రక్రియలపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో, ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?3. ఈసీ నియామకాలు, నిర?యాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?... అని ప్రశ్నించారు.

### తిరుమల పరకామణి చోరీ కేసు

(మొదటి పేజి తరువాయి)

అదనపు నివేదికను మరో రెండు సెట్లను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ అవార్డ్ చట్టబద్ధతను తేల్చేందుకు విచారణ జరుపుతున్న సీజే నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీక్రి న్యాయస్థానం స్పష్టీకరించింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు తదుపరి విచారణను బుధవారం నాటికి హైకోర్టు వాయిదా వేసింది.కాగా.. అంతకు ముందే పరకామణి చోరీ కేసు రాజీ వ్యవహారం, రవికుమార్ ఆస్తులపై నివేదికలను సీఐడీ అధికారులు సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసిన విషయం తెలిసిందే. సీఐడీ నివేదికను తమకు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న రవికుమార్ తరపు సీనియర్ న్యాయవాది అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. కాగా.. 2023 ఏప్రిల్ 29న పరకామణి విధుల్లో రవికుమార్ అమెరికన్ డాలర్లను అపహరిస్తూ దొరికిపోయాడు. అయితే తొలిసారి దొంగతనం చేశానంటూ రవికుమార్?తో క్షమాపణ చెప్పించి ప్రభుత్వ లెక్కల ప్రకారం అప్పట్లో 14 కోట్ల 43 లక్షల విలువైన రవికుమార్ ఆస్తులను టీటీడీకి గిఫ్ట్ డీడ్?గా ఇచ్చేలా చేశారు. 2023 జూన్ 19న ఆ మేరకు తీర్మానం చేయడం ఆ తర్వాత 3 నెలలకే కేసును రాజీ కుదర్చడం వెనుక ఉన్న మతలబుపై విచారణ జరిపిన సీఐడీ హైకోర్టుకు నివేదిక సమర్పించింది.

## సినీ పరిశ్రమలకు అండదండలు

(మొదటి పేజి తరువాయి)

కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

----

## విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అందరి భాగస్వామ్యం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ విజన్ డాక్యుమెంట్–2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్ట్రం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో
పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు–జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.
2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది. 2047 నాటికి జాతీయ జీఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి పేజి తరువాయి)

పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్–1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్–2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని
అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

## తెలంగాణలో చలి పంజా..

(మొదటి పేజి తరువాయి)

సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్–2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ÷÷-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ–రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా,
పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది..

## భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400
ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. నిర్మాణరంగంలో ఉన్నవారు వీటిని అభివృద్ధి చేస్తారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి.ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్టిక్ట్) లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్ వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తాం. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం10 డిసెంబర్ 2025

# సోనియమ్మ, తెలంగాణ నిను మరువదమ్మ

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" - షాద్ నగర్ లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ.. అప్పటి ప్రభుత్వం సాహసోపేత నిర్ణయంను తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఎన్నటికీ మర్చిపోలేరని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఎమ్మెల్యే తినిపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై డిసెంబర్ 9న సోనియాగాంధీ నాయకత్వంలోని నాటి యూపీఏ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసిన రోజు ఇదేనని అన్నారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కాంక్షలను సాకారం చేశారని అన్నారు. అందుకే ఇవాళ తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించామని, నేడే సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నాయని, తెలంగాణ అభివృద్ధి వైపు పురోగమిస్తోందని ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ముబారక్, అర్జున్ లక్ష్మణ్, బచ్చలి నరేష్, ప్రవీణ్, మహమ్మద్ ఇబ్రహీం, మున్నా, వెంకట్ రెడ్డి, రాజు నాయక్, దాకం మనీష్, చిన్న, మహబూబ్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల యుద్ధం.. అధికారులు సన్నద్ధం..

**ఫరూక్ నగర్ మండలంలో 47 పంచాయతీలకు ఎన్నికలు..**

**15 పోలింగ్ కేంద్రాలలో భారీ 500 మందితో పోలీసు బందోబస్తు..**

**410 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు**

**ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించిన ఎంపీడీవో బన్సీలాల్..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సర్పంచ్ ఎన్నికల యుద్ధానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. నియోజకవర్గంలో 153 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహకార్యక్రమం సిబ్బందిలకి విధులు కేటాయించే కార్యక్రమం నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సామాగ్రి ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు ఇప్పటికే చేరుకుంది. ఫరూక్ నగర్ మండలాన్నే తీసుకుంటే ఇక్కడ 47 గ్రామపంచాయతీలకు 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 410 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేశారు. ఆయా స్టేషన్లకు సంబంధించి 553 మంది పిఓలు, 553 మంది ఓపివోలు



పనిచేస్తున్నారు. ఇక 12 మంది రూట్ ఆఫీసర్లు, నలుగురు జోన్ ఆఫీసర్లు కూడా ఈ మండలానికి కేటాయించబడ్డారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ఆర్వోను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. 410 పోలింగ్ స్టేషన్ల లో అయ్యవారిపల్లి ఏకగ్రీవం కావడంతో ఐదు పోలింగ్ స్టేషన్ లు రద్దు చేయబడ్డాయి. ఇక 12 రూట్లలో 35 బస్సులను విధులను నిర్వహించే సిబ్బంది కోసం ఏర్పాటు చేశారు. బుధవారం సిబ్బందులకు విధులు కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే వారికి అనుమతి పత్రాలు అందజేయడం జరిగిందని ఎంపీడీవో బన్సీలాల్ వెల్లడించారు. పోలీసుల సహకారంతో ఎన్నికలు అన్ని విధాల ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



**ఫరూక్ నగర్ మండలంలో 500 మందితో బందోబస్తు**

ఫరుక్ నగర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మొత్తం 15 పోలింగ్ కేంద్రాలు అదేవిధంగా 410 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 500 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఇద్దరు ఏసీపీలు, 6 మంది సీఐలు, 30 మంది ఎస్ఐలు మిగతా సిబ్బంది మొత్తం 500 మందితో భారీ బందోబస్తు ఎన్నికల కోసం ఏర్పాటు చేయనున్నట్లు సిఐ తెలిపారు.

# గుర్తేమో రింగు.. ఆయనేమో కింగు..

## మొగలిగిద్దలో అంబటి రాజు ప్రచారం అదుర్స్.. - గ్రామంలో భారీ ఎత్తున ఊరేగింపు.. ఇంటింటి ప్రచారం..

## కాంగ్రెస్ మద్దతుతో దూసుకుపోతున్న అంబటి - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారంతో మారిపోయిన సీన్.. ఎక్కడ చూసినా ఇదే చర్చ..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అతని గుర్తు రింగు.. అతనేమో కింగు(రాజు)పైపెచ్చు పుష్కలంగా అధికార పార్టీ అండ.. దీనితో అతనికి సంబంధించిన చర్చలే జరుగుతున్నాయి ఊరినిండా..! ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అంబటి రాజు ప్రయాణం ఇది. ఎన్నికలు మరో రెండు రోజుల్లో ఉండడంతో ప్రచారానికి చివరి రోజు అయిన మంగళవారం గ్రామంలో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనను ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భారీ ఎత్తున మహిళలు, యువ ఓటర్లు తరలిరావడంతో భాజా, భజంత్రీలతో, డీజే పాటలతో గ్రామంలో నానా హంగామా చేశారు. దీనితో ఎక్కడ చూసినా అంబటి రాజుకు సంబంధించిన చర్చ కొనసాగుతోంది. నాయకులు కూడా సహకరిస్తుండడంతో



ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వచ్చి ప్రచారం చేశాక ఒక్కసారిగా అంబటి రాజు వర్గం ఊపందుకుంది. దానిని కొనసాగిస్తూ గత మూడు రోజులుగా భారీ ఎత్తున ప్రచారం చేస్తుండటం విశేషం. గ్రామస్తులు కూడా అంబటి రాజుకు మద్దతుగా పెద్ద ఎత్తున తరలి వస్తుండడంతో ఆయన ప్రచారం ఆసక్తికరంగా మారింది.

**గెలుపు నాదే అంటున్న అంబటి రాజు**

మొగిలిగిద్ద గ్రామంలో కచ్చితంగా గెలుపు తనదేనని అంటున్నారు అభ్యర్థి అంబటి రాజు.. కాంగ్రెస్ హయాంలోనే మొగిలిగిద్ద గ్రామం అభివృద్ధి చెందిందని, ప్రజలకు తమ పార్టీపై ఎంతో అభిమానం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరలివచ్చి ఇక్కడ పాఠశాలకు అభివృద్ధి నిధులు, గ్రామాభివృద్ధికి మొత్తం 63 కోట్ల నిధులు కేటాయించారని గుర్తు చేశారు. అంతేకాకుండా నిరుపేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరిట ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ప్రజలలో కాంగ్రెస్ పై అభిమానం చెక్కుచెదరలేదని, అదే తమకు విజయాన్ని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, గుట్ట రాజు, పఠాన్ పాషా, హాజీ తదితరులు ఉన్నారు.

**ఛాయ్ పే చర్చ..**

ఈ సందర్భంగా అభ్యర్థి అంబటి రాజుతో పాటు కాంగ్రెస్ నాయకులు అంతా కలిసి చేసిన చాయిపే చర్చ ఆసక్తికరంగా సాగింది. కాంగ్రెస్ పార్టీ ఆదరణ గురించి హెూటలలో, వీధుల్లో ఎక్కడ చూసినా చర్చ జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని ఈ సందర్భంగా వారు అన్నారు.

# బోటి గూడ గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తా

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి కళ్లే బిక్షపతి



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 9:**
శంషాబాద్ మండలంలోని బోటిగూడ గ్రామపంచాయతీని సంపూర్ణంగా అభివృద్ధి చేసి సమస్యలన్నీ అంచెలంచెలు పరిష్కారం చేస్తానని కళ్లే బిక్షపతి అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో చివరి రోజైన మంగళవారం నాడు గ్రామంలోని వివిధ బస్తీల్లో ఆయన విరివిగా తిరుగుతూ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా




సమావేశంలో కల్లే బిక్షపతి మాట్లాడుతూ, గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మంచి ఇంజనీర్లను పంచాయతీకి పిలిపించి వారితో అన్ని విధాలుగా సర్వే చేయించి మేలైన విధంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తాను అన్నారు. గ్రామానికి వైకుంఠధామం లేదని అది ఏర్పాటు చేపిస్తాను అన్నారు. పాఠశాలను భవనం, లైబ్రరీ భవనాలు, నిర్వహించి గ్రామస్తులకు అందుబాటులోకి తెస్తానన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించి శాంతిభద్రత సమస్య పరిష్కారం అయ్యేటట్లు చేస్తానన్నారు. గ్రామానికి మంచినీటి ఫిల్టర్ ఏర్పాటు చేసి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. బోటిగూడ గ్రామానికి ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేపిస్తానని ఆయన హామీ ఇచ్చారు గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలందరూ తనకు పూర్తిస్థాయిలో మద్దతునిస్తున్నారని ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు యువకులు ఆయనకు మద్దతునిస్తూ ఆయన వెంట నినాదాలు చేస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నినాదాలు చేశారు. బిక్షపతి చేసిన ప్రచారం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

# ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పార్టీలు గెలవకూడదు

## -జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూ నెం.సాయి.

**ప్రజావినికిడి,(వాజేడు):**
మంగళవారం నాడు వాజేడు లో జి.ఎస్.పి అత్యవసర సమావేశం రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పార్టీలకు ఓటుతో ఆదివాసీలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు దక్కాల్సిన సర్పంచ్ పదవులు అడ్డదారిలో గిరిజనేతరులకు దక్కుతున్నాయని



అన్నారు. అమాయక ఆదివాసీ లను అన్యాయం చేస్తూగిరిజన గ్రామాలపై పెత్తం దారి వ్యవస్థ నడుపుతూ బెదిరించి ఆదివాసీ ఓట్లు దండు కుంటున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలను అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రజాపతినిధులుగా నిలబెట్టి గెలిపించి రాజకీయ పార్టీలలో ఆదివాసులను కీలుబొమ్మల్లాగా వాడుకోని ఆదివాసి ప్రజాప్రతినిధులను అడ్డం పెట్టుకొని దండుకుంటున్నా రాజకీయ పార్టీలను నమ్మవద్దని ఆదివాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వసంత్రం వచ్చి 70 ఏళుగా గడుస్తున్నప్పటికీ నేటికీ ఏ ఒక్క రాజకీయ పార్టీ అయినా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను అమలు చేయాలని, ఏరోజైనా రాజకీయ పార్టీలో ఉన్న నాయకులు మాట్లాడ లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఆదివాసీ ఓట్ల కోసం మాత్రమే ఆదివాసీలు రాజకీయ పార్టీలకు గుర్తు వస్తాయరా..? మిగతా సమయంలో మాత్రం గుర్తు రావని ఇప్పుడు ఆ సమయం వచ్చిందని రాజకీయ పార్టీ నాయకులను నిలదీసే సమయం ఆసన్నమైనదని అన్నారు. ఆదివాసి యువతే రాజకీయంలో ముందుండాలని ఆయన అన్నారు. ఆదివాసి యువతే ఆదివాసి చట్టాలు అమలు కోసం ఉద్యమించే అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసి యువత ఉద్యమించాలని అన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకులను నమ్మవద్దని పార్లమెంటు చట్టాలైన 1/70, పైసా చట్టాలను 70 ఏళ్ల నుండి ఎందుకు అమలు కావడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. 1/70 పీసా చట్టాలను అమలు కాకుండా అడ్డుపడేదే రాజకీయ పార్టీలపై ఆయన మండిపడ్డారు. రాజకీయ పార్టీలకు దమ్ముంటే 1/70, పిసా చట్టాలు అమలు చేయాలని మాట్లాడాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో లక్ష్మయ్య, మధు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనల మేరకు కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబండ వర్గాల పోరాటం అమరులు త్యాగం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అయినా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు మంగళవారం రోజు సందర్భంగా ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం జరుపుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే భూస్థాపితమే

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

పీర్లగూడలో కత్తెర గుర్తు ప్రభంజనం..

కాంగ్రెస్ మీ అందరి కల్పవల్లి..పల్లెను రక్షించేది ఈ కన్నతల్లి..

పీర్లగూడ గ్రామ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..

"గోరి బ్రదర్స్" తల్లి షమీమ్ బేగంను గెలిపించాలని వినతి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పీర్లగూడను అభివృద్ధి చేస్తాం

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి షమీమ్ బేగం గెలుపు ఖాయం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మీరు ఏది కోరిన అందించి మిమ్మల్ని అభివృద్ధి వైపు నడిపించే కాంగ్రెస్ ఓ కల్పవల్లి..పల్లెకు ప్రగతి వెలుగులు పంచి మీ అందరినీ రక్షించేది ఈ కన్న తల్లి..అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు.ఫరూక్ నగర్ మండలం పీర్లగూడా గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోరి బ్రదర్స్ కన్నతల్లి షమీమా బేగంను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారంలో చివరి రోజు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ భూస్థాపితం అయిన పార్టీ అని,ఆ పార్టీని అది బలపరిచిన
అభ్యర్థులను
నమ్ముకుంటే భవిష్యత్తు అంధకారమే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల విషయంలో సీరియస్ గా ఉందని,ఇప్పటికి నాలుగు గ్యారంటీలు పూర్తి చేయడం జరిగిందన్నారు.మరో రెండు గ్యారెంటీలు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామీణ ప్రాంతాలైన అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు.షమీమా బేగం మన అందరికీ కన్నతల్లి లాంటిదని, ఆ తల్లిని



గెలిపించుకుంటే కచ్చితంగా ఆమె కుమారుడు ఆమెకు అండగా ఉండే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆమెతోపాటు కాంగ్రెస్ మద్దతుదారులైన వార్డు సభ్యులను కూడా గెలిపించాలని ఆయన మహిళలను కోరారు.మహిళలు తలుచుకుంటే తమ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తమ అభ్యర్థులు గెలిస్తే తిరిగి గ్రామానికి వచ్చి కృతజ్ఞతలు చెప్పుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



### గోరి బ్రదర్స్.. ప్రచారం అదుర్స్..

గోరీ బ్రదర్స్ అంటేనే ఏ విషయంలోనైనా ప్రత్యేకమే.. మారుమూల పల్లెలో ఉంటూనే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సోదరులు గ్రామంలో కూడా తమదైన ముద్ర వేశారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గ్రామంలో భారీ ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అనంతరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థి కుమారుడు,ఆల్ ఇండియా కృష్ణా మహేష్ ప్రజాసేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ, మొదటినుంచి తమ కుటుంబం గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలిచిందని గుర్తు చేశారు.తమను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అండతో,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాన్ని నూటికి నూరు శాతం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.తమ తల్లి శమీమా బేగంను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఒకసారి తమ కుటుంబానికి అవకాశం కల్పించాలని తామందరము గ్రామానికి అండగా నిలబడతామని ఇంతవరకైనా అభివృద్ధి కోసం వెనకాడే ప్రసక్తే ఉండాలని గ్రామస్తులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని గోరి బ్రదర్స్ వివరించారు.ఈ ర్యాలీలో సిపిఐ నేత వార్డు సభ్యుడుగా పోటీ చేస్తున్న బుద్ధుల జంగయ్య తదితరులు మాట్లాడారు.

## ఘనంగా ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ,ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహనీయ నాయకత్వం సోనియా గాంధీ దేనని ఆయన అన్నారు.కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని హన్మంతన్న తెలిపారు.నాయకులు అలాగే కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి,తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీ కి ఆయురారోగ్యాలు కలగాలని,ఇంకా ప్రజాసేవలో మరెన్నో అడుగులు ముందుకు వేయాలని కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకురాలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్,కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చాకిలం పద్మావతి,బండారి దేవి,చింత ప్రకాశ్, నారెండ్ల ప్రకాష్ గౌడ్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు.వారికి తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద



ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారాబడుగు, బలహీనవర్గాలకు అండగానిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఖాజా, రాజి రెడ్డి,సంతోష్, ప్రశాంత్ గౌడ్,కూన రాఘవేందర్ గౌడ్, పద్మ, కరుణ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించిన గొప్ప నేత మాజీ సీఎం కేసీఆర్

షాద్ నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్ష విజయ్ దివాస్ వేడుకలు

తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ ఉద్యమకారులు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో మాజీ సీఎం కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని షాద్ నగర్ బీఆర్ఎస్ నేతలు గుర్తు చేశారు. డిసెంబర్ 9 దీక్షా విజయ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం నాడు కేసీఆర్ చేపట్టిన అమరణ నిరాహారదీక్ష తీరును గుర్తు చేస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తీరును వివరించారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను,భాషను, యాసను సంస్కృతిని కించపరిచే విధంగా, అవమానించే విధంగా అప్పటి నేతలు ప్రవర్తించారని, తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతున్న ఉమ్మడి పాలకులు నోరు మెదపలేదని గతాన్ని గుర్తు చేశారు. స్వరాష్ట్రాన్ని సాధించుకుంటేనే మన ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని భావించిన కేసీఆర్, తన ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని,దాని ఫలితమే నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును స్వాగతించని పలువురు తెలంగాణ ద్రోహులు,అప్పటి సీమాంధ్ర నేతలు కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించి వచ్చిన తెలంగాణను అడ్డుకున్నారని చెప్పారు. అయినప్పటికీ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకొని పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకున్నామని వివరించారు.దీక్షా దివాస్ ప్రాముఖ్యతను నేటితరం యువతకు, భవిష్యత్ తరాలకు వివరించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు రవి యాదవ్,వెంకట్రాం రెడ్డి,పిల్లి శేఖర్,ఒగ్గు కిషోర్,జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, లంకాల రాఘవేందర్ రెడ్డి,నందిగామ శ్రీనివాస్,రాఘవేందర్, భువనేశ్వర్ రెడ్డి,శివ ఎస్పీ,కంది రాఘవేందర్,నవీన్ దుమ్మని,శీలం శ్రీకాంత్,రాజశేఖర్, సిద్దు,అభిలాష్, మహిళా నాయకురాలు ఉమారాణి, విజయమ్మ,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ చెస్ మాస్టర్,జర్నలిస్ట్ వానరసి జగన్

ఎమ్మెల్యే సహకారంతో చదరంగం షాద్ నగర్ చెస్ లెవెల్ ఏర్పాటు -ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డుల ప్రదానం






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సహకారంతో షాద్ నగర్ టౌన్ చెస్ లెవెల్ కార్యక్రమాన్ని "సాయి రాజా కన్వెన్షన్" హాల్ లో నిర్వాహకుడు వానరాశి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వాలతో చదరంగం పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చెస్ ప్రియులు ఈ పోటీలలో దాదాపు 120 మంది వరకు పాల్గొన్నారు.టాప్ టెన్ లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన పదిమంది విజేతలకు బహుమతులు,నగదు ప్రోత్సాహం,ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది.

### విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వండి

ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అభివృద్ధి చెందాలి. విద్యార్థులు క్రీడల్లో మెరిసి రాష్ట్ర,జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆశిస్తున్నాను.క్రీడల్లో నైపుణ్యం,చదువులో పట్టుదలతో మంచి ఉద్యోగాలు పొందుతూ నియోజకవర్గానికి కీర్తి తేవాలని యువతను ప్రోత్సహించారు. ఆయన తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ క్రీడాకారులకు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.నియోజకవర్గ యువత భవిష్యత్తు కోసం క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న నిరంతర కృషి నిజంగా స్తుతిపాత్రం.మాట ఇచ్చి,దాన్ని ఆచరణలో చూపిన ఆయన నిజమైన ప్రజా సేవకుడిగా నియోజకవర్గంలో నిలిచారని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు.భవిష్యత్తులో క్రీడారంగానికి మరింతగా కృషి చేశామని,దానికి తగ్గట్టుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా చెస్ అకాడమీ నిర్వాహకుడు మాట్లాడుతూ,షాద్‌నగర్ నియోజకవర్గంలో క్రీడల పట్ల అపారమైన అభిమానం కలిగిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తమ హామీని ఆచరణలోకి తెచ్చి మళ్లీ మాట నిలబెట్టుకున్నారు.క్రీడాకారులకు అలాగే క్రీడా సంస్థలకు ఆర్థిక సహాయం చేయడంతోపాటు, పట్టణ స్టేడియం అభివృద్ధికి అత్యంత అవసరమైన నిధులను మంజూరు చేయించడం ద్వారా క్రీడా రంగానికి చేస్తున్న సేవను నిరూపించుకున్నారు.
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇటీవలే షాద్‌నగర్ పట్టణ స్టేడియం సమగ్ర అభివృద్ధి కోసం రూ. 2.75 కోట్ల నిధులను మంజూరు చేయించడంతో పెద్ద హామీని ఆచరణలోకి తెచ్చారు.ఇది నియోజకవర్గంలో క్రీడా సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి దారి తీస్తుంది.ఇంతకు ముందు ప్రతి సంవత్సరం క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే,ఆ హామీని కూడా నిలబెట్టుకున్నారు. క్రీడారంగాలను ప్రోత్సహించేందుకు షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్‌కు చెస్ బోర్డులు,టైమర్లు, సామగ్రిని ఇటీవల కాలంలో అందించారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు తనవంతుగా సహకారం అందించి మంగళవారం పెద్ద ఎత్తున షాద్‌నగర్ టౌన్ చెస్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో చెస్ క్రీడా రంగానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### విజేతలు వీరే..

మొదటి బహుమతి సుమిత్ రెడ్డి,ద్వితీయ బహుమతి కార్తికేయ, తృతీయ బహుమతి శ్రీ హర్షిత్,4వ బహుమతి ఉషస్విని,5వ బహుమతి నిహాల్,6వ బహుమతి ప్రియంబడా నంద,7వ బహుమతి వేధాదిత్య,8వ బహుమతి,9వ బహుమతి శివ,10వ బహుమతి భాను తేజలకు బహుమతులు వరించాయి.

# లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి యటగారి వెంకటేష్ ముదిరాజ్ గెలిపిద్దాం..

**మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్**

**సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి పథంలో ఆదర్శ గ్రామంగా మారుస్తా**

**సుల్తాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ ముదిరాజ్**






**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 09,**సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లేడీస్ పర్సు గుర్తు అభ్యర్థి యాటకారి వెంకటేష్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ గ్రామ ప్రజలను కోరారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ లేడీస్ పర్స్ గుర్తు అభ్యర్థి యటగారి వెంకటేష్ ముదిరాజ్ తో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యటకారి వెంకటేష్ ముదిరాజ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో సర్పంచిగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియా సమావేశ ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సుల్తాన్ పల్లి గ్రామంలో కూడా చేపడతానని ఆయన అన్నారు. ప్రజలందరూ కూడ గ్రామానికి,గ్రామ అభ్యుదయానికి,గ్రామ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తులను గెలిపించుకోవాలని అన్నారు. మీకు అన్ని విధాలుగా అండదండలు అందించి యాటకారి వెంకటేష్ ముదిరాజ్ లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు మాజీ సర్పంచ్ యాటకారి సంగీత సిద్దేశ్వర్ ముదిరాజ్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థ శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నేడు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఐసీఎస్ ఎస్ ఆర్ సహకారంతో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో Babym డి జీ (సస్టే బుల్ డెవలప్మెంట్ గోల్ స్)16 పై జరుగుతున్న జాతీయ సెమినార్ కు షాద్ నగర్ కు చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు ఆహ్వానం అందుకున్నాడు. ఈ సెమినార్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వివిధ విశ్వ విద్యాలయాల నుండి ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పరిశోధకులు వారి వారి పరిశోధన పత్రాలను సమర్పించబోతున్నారుఈ సెమినార్ దేశ సమగ్రత లోక తంత్ర పరిపాలన,సంస్థాగత బలోపేతం ఆధారంగా జాతీయస్థాయిలో విజ్ఞానాన్ని, పరిశోధన అంశాలను పంచుకునే వేదికగా నిలుస్తుంది. అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేటువంటి అంశాల పైన పరిశోధన పత్రాలు సమర్పించడం జరుగుతుంది. డాక్టర్ సామ రవీందర్ రెడ్డి కాలుష్యం వల్ల భారత ఆర్థిక వ్యవస్థలు ఏ అంశాలపై ప్రభావం పడుతుంది దాని నివారణ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించబోతున్నాడు. ఈ నేపథ్యంలో రాజేంద్ర నగర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా ఉండాలని అలా ఉన్నవారే బోధనలో ఉన్నత స్థాయిలో ఉంటారని,జాతీయ సెమినార్కు వెళ్తున్న డాక్టర్ రవీందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు,మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.



# గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి మద్దూరు విజయ్ కుమార్ ను గెలిపించండి

**రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి**

**వార్డు మెంబెర్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**2వ వార్డ్ మెంబర్ మద్దూరి విజయ్ కుమార్**



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 9:**శంషాబాద్ మండల పరిధిలోని బోటిగూడ గ్రామంలోని రెండవ వార్డు లో గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి మద్దూరు విజయ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి కోరారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని బోటి గూడ రెండవ వార్డు లో గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి మద్దూర్ విజయ్ కుమార్ ను వార్డు మెంబర్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా రెండవ వార్డు అభ్యర్థి మద్దూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ, వార్డు మెంబర్ అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, పేదల కష్టాలు తీర్చడానికి ముందుకు వస్తున్నానని గ్రామస్తులను అభ్యర్థించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని,గ్రామానికి సేవ చేస్తూ రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు.

# నర్కుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఫుట్ బాల్ గుర్తుకు బుర్కుంట స్వాతి సతీష్ ని గెలిపించాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**నార్కోడ గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి పథంలో ఆదర్శ గ్రామంగా మారుస్తా**

**నర్కుడ సర్పంచ్ అభ్యర్థి బుర్కుంట స్వాతి సతీష్**






**ప్రజావినికిడి , (రాజేంద్రనగర్): డిసెంబర్ 09:**నర్కుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి బుర్కుంట స్వాతి సతీష్ ని గెలిపించాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బుర్కుంట స్వాతి సతీష్ ఫుట్ బాల్ గుర్తు తో బరిలో నిలవడంతో మంగళవారం నర్కుడ గ్రామంలో బుర్కుంట స్వాతి సతీష్ ప్రచార కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రెండున్నర ఏళ్లు ఏలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు లేక కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేశారు తప్ప చేసింది ఏమీ లేదు అన్నారు. 6 గ్యారెంటీలు అని చెప్పుకుంటూ రైతులను మహిళలను మభ్యపెట్టి కాలం గడుపుతున్నారని వారన్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బూర్కుంట స్వాతి సతీష్ ను గెలిపించుకోవాలని ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ గ్రామానికి మా కుటుంబానికి ఎంతో సంబంధం ఉందని అన్నివేళలా ఈ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా మేము ఉంటామని గ్రామ ప్రజలకు ఆమె తెలిపారు. అభివృద్ధి చేసే వాళ్లకే ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. బంతి గుర్తు అభ్యర్థి బూర్కుంట స్వాతి సతీష్ మాట్లాడుతూ, గ్రామంలో గతంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామని అన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారుపారిశుద్ధ్యం, తాగునీటి,రోడ్ల నిర్వహణ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. నర్కూడ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయే విధంగా ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. గ్రామస్తులందరూ బంతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంచర్ల మోహన్ రావు,రాజేందర్, వెంకట్ రెడ్డి,రమేష్, గుంటి చరణ్,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి పథం లో ఆదర్శ గ్రామంగా మారుస్తా

**సుల్తాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కాసుల బాలరాజు గౌడ్**




**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): డిసెంబర్ 09:**సుల్తాన్ పల్లి గ్రామస్తుడిగా గ్రామపంచాయతీ లో సర్పంచిగా గ్రామానికి సేవ చేసుకోవడం కోసం బరిలో నిలిచానని ప్రజలు ఆశీర్వదించి బాలు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో శనివారం కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి బాలు గుర్తు తో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ,సుల్తాన్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచే విధంగా నా శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, అదేవిధంగా సిసి రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ నిర్మాణ పనులతో గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే అవకాశం గ్రామ ప్రజలు కల్పించాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. ప్రజలందరూ కూడా నాకు సహకరించి సర్పంచ్ అభ్యర్థిగా బాలు గుర్తుకు ఓటు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధి కోసం నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానని ఆయన అన్నారు. ప్రచారంలో కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ప్రజావినికిడి,(నాగోల్):డిసెంబర్,9** నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీ రోడ్ నెంబర్ 2 స్ట్రీట్ నెంబర్ 9 వద్ద వెంకట్ నరేష్ స్వాముల ఆధ్వర్యంలో హరి దుర్గాప్రసాద్ గురుస్వామి సమక్షంలో అయ్యప్ప 6,వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఈ పడి పూజలో 600 మందికి పైగా అయ్యప్ప స్వాములు అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే.. జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర..

**-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య.. -ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ..**






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి,వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘంనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరఘషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు



పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని,ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ,కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో-కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు,వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్,సహాయ కార్యదర్శులుగా శంకర్,సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య,రాజు,కొండల్ రెడ్డి,చైతన్య,రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు.

# నంగనాచి తుంగబుర్ర..!

## కంపెనీ మేనేజరనీ నమ్మితే లక్షలు కొల్లగొట్టాడు - షాద్ నగర్ పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసిన నిజం

### రూ.7.5 లక్షలను రికవరీ చేసిన షాద్ నగర్ పోలీసులు

### పోలీసు సిబ్బందిని అభినందించిన ఏసిపి లక్ష్మీనారాయణ - కటకటాల పాలైన కంపెనీ మేనేజర్







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
అమాయకంగా కనిపిస్తూ..ఏమీ ఎరగనట్లు నటిస్తూ.. యజమానికి నమ్మకంగా వ్యవహరిస్తూనే మరోవైపు తిండింటివాసాలు లెక్కపెట్టినట్టు యజమాని ఇచ్చిన భారీ నగదును దాచిపెట్టి తిరిగి యజమానికి తెలియకుండా వాటిని కొట్టేసిన వైనం సంచలనం సృష్టించింది.నంగనాచి తుంగబుర్రలా డబ్బులు కాజేసి తిరిగి ఏమీ తెలియనట్లు నటించినా చివరకు పోలీసుల చేతికి చాకచక్యంగా చిక్కి కటకటాల పాలయ్యాడు ఓ కంపెనీ మేనేజర్.. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో స్థానిక ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియాకు ఈ కేసు కు సంబంధించిన విషయాలను వెల్లడించారు.ఫరూక్ నగర్ మండలం ఎలుకట్ట శివారులో గల దుర్గా స్టీల్ కంపెనీలో యజమాని రాజ్ కుమార్ కంపెనీకి సంబంధించిన ఏడున్నర లక్షల రూపాయలను ఈ నెల మూడో తేదీన కంపెనీ మేనేజర్ కమల్ కిషోర్ కు ఇచ్చాడు.అదేరోజు ఏడున్నర లక్షల రూపాయలు అతని చేతికిచ్చి టేబుల్ డెస్క్ లో సెంట్రల్ లాక్ చేయించి వెళ్లాడు. అయితే మరుసటి రోజు మేనేజర్ కమల్ కిషోర్ ఫోన్ చేసి నగదు కనిపించడం లేదని చెప్పాడు.డబ్బులతో పాటు కంపెనీలో డివిఆర్ కూడా తీసుకువెళ్లారు. యజమాని రాజ్ కుమార్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ కేసులో కొన్ని ఆధారాలతో మేనేజర్ కమల్ కిషోర్ వర్మను అరెస్టు చేశారు.తీగ లాగితే డొంకంతా కదిలినట్టు కంపెనీలో పనిచేసే మరో కార్మికుడు బబ్లు ద్వారా తాళం చెవి తీసుకొని ఏడున్నర లక్షల రూపాయలను చాకచక్యంగా తస్కరించారు. పోలీసులు ఈ కేసును అత్యంత తెలివిగా వ్యవహరించి నిందితున్నీ ఆధారాలతో సహా పట్టుకున్నారు. ఏడున్నర లక్షల రూపాయలను స్వాధీనం చేసుకొని నిందితుడు కమల్ కిషోర్ వర్మను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు తెలిపారు. నంగనాచి తుంగ బుర్రలా అమాయకుడిగా నటించి నమ్మిన యజమానికే కన్నం పెట్టిన
ప్రబుద్ధుని పోలీసులు అరెస్టు చేయడంతో కథ సుఖాంతమైంది.ఈ కేసులో చాకచక వ్యవహరించిన సిఐ విజయకుమార్ డిఐ వెంకటేశ్వర్లు తదితర సిబ్బందిని అభినందించారు. కేసులో పురోగతి లభించేందుకు కృషి చేసిన మిగతా సిబ్బందికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేసి రివార్డు ఇప్పించడం జరుగుతుందని ఏసిపి లక్ష్మీనారాయణ మీడియా తెలిపారు.

# ఎన్నికలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు..

## షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ హెచ్చరిక..

### ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు..

### ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఉపేక్షించం.. - డబ్బు-మద్యం పంపిణీ చేస్తే చర్యలు తప్పవు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని,ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఎన్నికల నియమాలని అనుసరిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిఐ విజయకుమార్ మాట్లాడుతూ, ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు-మద్యం, పంపిణీలు, గుంపులుగా తిరుగుతూ,ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తామని సీఐ విజయ్ కుమార్ స్పష్టం చేశారు.షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 405 10 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని,మొత్తం 500 మంది పోలీసు సిబ్బంది పహారా కాస్తారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరు ఏసీపీలు,ఆరు మంది సీఐలు,30 మంది ఎస్ఐలు తదితర సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు.ఎన్నికల నియమాలు ఉల్లంఘించిన లేదా ఆటంకపరిచిన అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విజయకుమార్ హెచ్చరించారు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరిని ఉపేక్షించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.

# చౌదర్ గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ అభ్యర్థి కొమ్ము మనిషా గోపాల్..



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 09**,బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉంగరం గుర్తు పై పోటీచేస్తున్న చౌదర్ గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము మనీషా గోపాల్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రనగర్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన చౌదర్ గూడా గ్రామ సర్పంచ్ ఉంగరం గుర్తు అభ్యర్థి కొమ్ము మనీషా గోపాల్ తో కలిసి గ్రామంలో బస్తీ బస్తీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ చౌదర్ గూడా గ్రామ వాస్తవ్యులు మనీషా గోపాల్ విద్యావంతులు గ్రామ ప్రజలకు ఎలప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి అని గ్రామాన్ని కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగల నాయకుడు కొమ్ము మనిషా గోపాల్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా నా వంతు కృషి చేస్తారని అన్నారు. కొమ్ము మనిషా గోపాల్ ని గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. చౌదర్ గూడా సర్పంచ్ అభ్యర్థి మనిషా గోపాల్ మాట్లాడుతూ,గత సర్పంచ్ ఎలక్షన్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యానని అప్పటినుండి ఇప్పటివరకు ప్రజల్లోనే ఉన్నానని,ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెన్నంటూ ఉంటూ సమస్యలు పరిష్కరం చేస్తున్నానని ఆయన అన్నారు.గతంలో పోచమ్మ




గుడి నిర్మాణానికి ముందుండి పోచమ్మ గుడిని పూర్తి చేశానని తెలిపారు అలాగే ఇప్పుడు సర్పంచ్ గా గెలిపిస్తే గెలిచిన ఆరు నెలల లోపే కుల మతాలకు అతీతంగా బొడ్డు రాయి నిర్మిస్తానని ఎల్లమ్మ టెంపుల్ నిరూపిస్తానని చర్చి,మసీదులకు తన వంతు ఆర్థికంగా అభివృద్ధి కి సహాయం చేస్తానన్నారు. అలాగే గ్రామ ప్రజలకు ఇంటి ఆస్తి పన్ను ఐదేళ్లపాటు సొంత డబ్బులతో చెల్లిస్తానని, గ్రామంలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్ ఇతర సామాగ్రిని ప్రతి ఏటా ఇస్తానని,గెలిచిన కొద్ది రోజుల్లోనే గ్రామపంచాయతీ నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు చౌదర్ గూడ గ్రామపంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం తన లక్ష్యం అని, ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు.ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటేసి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానని ఆయన అన్నారు.

### ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తాం,

#### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరి గూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుమ్ము మనిషా గోపాల్ కు మద్దతుగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చౌదరిగుడ గ్రామంలో పర్యటించి ఓటర్లను ఉంగరం గుర్తుకు ఓటు వేసి కొమ్ము మనిషా గోపాల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. విద్యావంతులను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రాబోవు రోజులలో మీ గ్రామానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని గ్రామ ప్రజలకు అండగా నిలబడతానని మా పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఓటు వేసి ఆశీర్వదిస్తే గ్రామంలో మౌలిక వసతులకు పెద్దపీట వేయడంలో నా వంతు సహకారం ఎల్లవేళల గ్రామ ప్రజలపై ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా మణులు, యువకులు,గ్రామ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధికి నాంది పలుకుదాం..

# వేడుకగా దీక్ష విజయ్ దివస్




**ప్రజావినికిడి,(చైతన్యపురి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కారకుడైన తెలంగాణ ఉద్యమ యోధుడు, తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఉద్యమ ఫలితంగా బంగారు తెలంగాణకు ఊపిరి పోసిన దీక్ష విజయ్ దివస్ సందర్భంగా మంగళవారం నాడు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి ఆఫీస్ దగ్గర చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,పవన్,గట్టు శ్రీను, రమణారెడ్డి,ప్రవీణ్ చారీ,ఇందర్,ఆర్కే, వీరన్న యాదవ్, జలంధర్,పాండు,పులి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లికోల్ తాండ లో జోరుగా సర్పంచ్ ఎన్నికల ప్రచారం

## కత్తెర గుర్తుపై ఓటేసి అల్లికోల్ తాండ సర్పంచ్ గా రవీందర్ నాయక్ గెలిపించాలి






**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 9**:శంషాబాద్ మండల పరిధిలోని జుకల్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని రవీందర్ నాయక్ ఓటర్లను కోరారు. సోమవారం రవీందర్ నాయక్ తన మద్దతుదారులతో కలిసి గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ, ప్రజలను కలిసి తన కత్తెర గుర్తును ఓటర్లకు చూపిస్తూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని కోరారు.అల్లికోల్ తాండ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా చేస్తానని రవీందర్ నాయక్ ను హామీ ఇచ్చారు డిసెంబర్ 11తేదీన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని రాళ్ల బండి ఐలమ్మ కోరారు.

# చిందర వందర గందరగోళం..

### ఒకే పార్టీ నుంచి ఒక్కోచోట ఇద్దరు పోటీ..

### అగ్రనేతలకు తలనొప్పిగా మారిన వ్యవహారం..

### కాంగ్రెస్,బీఆర్ఎస్ లలో అభ్యర్థుల పోటాపోటీ..

### ప్రచారానికి ముఖం చాటేస్తున్న అగ్ర నేతలు..

### షాద్ నగర్ నియోజకవర్గంలో పల్లె పంచాయతీ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఒక పార్టీలో ఒకరే పోటీలో ఉంటే గెలుపు కోసం ఎంతైనా ప్రయత్నించవచ్చు.. దాని అదే పార్టీ నుంచి ఒకే పదవికి ఇద్దరు పోటీ పడుతుంటే అది అగ్రనేతలకు తలనొప్పి వ్యవహారంగా మారక తప్పదు.నామినేషన్ల సమయంలో దీనిని సీరియస్ గా తీసుకోని అగ్రనేతలు ఇప్పుడు అయోమయంలో పడ్డారు.ఎవరి వైపు ప్రచారం చేయాలో అర్థం కాక అలాంటి గ్రామాలకు వెళ్లడమే మానేశారు.మిగతా గ్రామాలపై దృష్టి పెట్టారు.షాద్ నగర్ నియోజకవర్గంలో తలనొప్పిగా మారిన ఈ వ్యవహారం ఇరు పార్టీలకు నష్టం తెస్తుంది.నియోజకవర్గ వ్యాప్తంగా ఫరుక్ నగర్,కొత్తూరు, నందిగామ,కేశంపేట, కొందుర్గు,చౌదరి గూడ మండలాలలో 153 గ్రామపంచాయతీలు ఉండగా 1070 వార్డులు ఉన్నాయి ఒక్కసారి సర్పంచ్ ఎన్నికల రాజకీయాన్ని వీక్షిస్తే..

### నువ్వా.. నేనా..

సాధారణంగా రెండు పార్టీల మధ్య నువ్వా, నేనా అన్న రీతిలో పోటీ జరగడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఒకే పార్టీ నుంచి ఇద్దరు వ్యక్తులు నువ్వా,నేనా అన్న రీతిలో పోటీ పడడం ఇక్కడ విచిత్రంగా అనిపించే అంశం. అసెంబ్లీ సమయంలో పార్టీలకు సేవలు అందించిన నాయకులు సర్పంచ్ పదవులపై ఆశ పెట్టుకున్నారు. ఇలాంటి వాళ్లు గ్రామానికి 10 మంది చొప్పున ఉన్నారు. కానీ రిజర్వేషన్ల పుణ్యమా అని కొందరు పక్కకు జరిగారు.మిగతా వాళ్లతోనే అయోమయం చేస్తుంది.ఆయా కేటగిరీలో ఉన్న వ్యక్తులు ఇద్దరూ నుంచి నలుగురు దాకా నామినేషన్లు వేశారు. అతి కష్టం మీద ఒకరిద్దరిని సంహరింపజేసినా చాలాచోట్ల ఇద్దరు పోటీ చేస్తుండడం పార్టీకి తలనొప్పిగా మారింది. ఉదాహరణకు ఎలికట్ట గ్రామాన్ని తీసుకుంటే ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఇద్దరు,టిఆర్ఎస్ నుంచి ఇద్దరు పోటీ పడుతున్నారు.ఇది పార్టీలకు తలనొప్పిగా మారింది.ఇలా ఉంటే కొన్నిచోట్ల కాంగ్రెస్ నుంచి ఇద్దరు పోటీ పడుతుండగా బీఆర్ఎస్ నుంచి ఒక్కరే పోటీపడుతున్నారు. ఇది కాంగ్రెస్ కు నష్టం చేకూర్చే అంశం కాగా మరికొన్నిచోట్ల కాంగ్రెస్ నుంచి ఒక్కరే పోటీలో ఉండగా బీఆర్ఎస్ నుంచి ఇద్దరు రంగంలో ఉన్నారు.ఇది ఆ పార్టీకి నష్టం చేకూరుస్తున్న అంశం. గ్రామీణ ప్రాంతాలలో బలంగా ఉన్నవి ఈ రెండు పార్టీలే. అలాంటిది ఈ పార్టీలలో ఇద్దరు చొప్పున పోటీ ఉండడం నేతలకు మింగుడు పడనిదిగా మారింది.

# ఏపీలో లారీ ఓనర్ల సమ్మె తాత్కాలికంగా వాయిదా

**డిసెంబర్ 9 ప్రజావినికిడి,:**
ఆంధ్రప్రదేశ్‌లో మంగళవారం అర్ధరాత్రి నుంచి జరగాల్సిన లారీల సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది. లారీ యజమానుల సంఘం ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని రవాణా శాఖ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇరు వర్గాల మధ్య సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి.లారీల ఫిట్‌నెస్ చార్జీలను ప్రభుత్వం పెంచడాన్ని నిరసిస్తూ లారీ ఓనర్ల సంఘం సమ్మెకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. సమ్మెలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రవాణా వాహనాలను ఈ అర్ధరాత్రి నుంచి నిలిపివేస్తామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నివారించేందుకు కూటమి ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగింది.లారీ ఓనర్ల అసోసియేషన్ నేతలను చర్చలకు ఆహ్వానించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. ప్రభుత్వ సానుకూల స్పందనతో లారీ యజమానుల సంఘం తమ సమ్మెను తాత్కాలికంగా విరమించుకుంది. దీంతో రాష్ట్రంలో రవాణా సేవలకు ఎదురవబోయే పెద్ద ఆటంకం తప్పినట్లయింది.

# గుదిబండగా మారిన వీసాల జారీ

**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఝులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య




కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

## ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు

అమరావతి,,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,** శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీక ృష? వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి



నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

# ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

**ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం**

**ఇండిగో సంక్షోభంపై మంత్రి రామ్మోహన్ దృష్టి**

**ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాల తరలింపు**

**కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం**

న్యూఢిల్లీ,,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**
ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివరి?ంచిన ఆయన, ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ



శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో చిక్కుకుంది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. తీరుతో ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండిగో విమానాలు రద్దయ్యాయి.. అయితే.. కొన్ని విమానాలు మాత్రం ఆలస్యంగా నడుస్తున్నాయి.. ఈ క్రమంలో ఓ యువకుడు తన వెడ్డింగ్ కార్డును చూపిస్తూ..ఎయిర్‌లైన్స్ సమస్య కారణంగా నా పెళ్లికి నేను హాజరుకాలేకపోతున్నాను అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ..ఇది నా స్వంత పెళ్లి.. కానీ నేను వెళ్లలేకపోతున్నాను..ఏం చేయాలి యార్ అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. ఓ యూజర్ ..అతను త్వరగా వివాహం చేసుకోవాలని, అతని సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమవ్వాలని, విమానాశ్రయాలలో చిక్కుకున్న ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను అంటూ స్పందించారు.

# రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

## రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేత

న్యూఢిల్లీ,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని



ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన ఛైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ రేణుకా చౌదరి వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను ఛైర్మన్‌కు సమర్పించనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వివాదంలో తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది.

# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..

న్యూఢిల్లీ,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,** వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత



సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

## అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు



హైదరాబాద్,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,**మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

# విజయ్ సభ వద్ద కలకలం..

## తుపాకీతో సభకు వచ్చిన వ్యక్తి

పుదుచ్చేరి,,**డిసెంబర్: 9 ప్రజావినికిడి,** పుదుచ్చేరిలో నటుడు విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు. భద్రతా కారణాల ద ృష్ట్యా పొరుగున ఉన్న తమిళనాడు నుంచి ప్రజలు రావద్దని పోలీసులు ముందే సూచించారు. సభా ప్రాంగణంలోకి పిల్లలు, గర్భిణులు, వ ృద్ధులకు ప్రవేశం నిరాకరించారు. పార్టీ జారీ చేసిన ప్రత్యేక క్యూఆర్ కోడ్ పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించారు. తాగునీరు, అంబులెన్సులు, ప్రథమ చికిత్స బ ృందాలను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు విజయ్ రోడ్ షోకు అనుమతి నిరాకరించిన పోలీసులు, కేవలం సభకు మాత్రమే కఠిన షరతులతో కూడిన అనుమతినిచ్చారు.

............

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# కాలేజీ రోజుల్లో లెక్చరర్ తో ప్రేమలో పడ్డాను

## : రాశీ సింగ్

యంగ్ హీరోయిన్ రాశీ సింగ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. కాలేజీ రోజుల్లో తన లెక్చరర్‌తోనే ప్రేమలో పడ్డానని, ఆయనే తన ఫస్ట్ క్రష్ అని ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

రాశీ సింగ్ మాట్లాడుతూ, "కాలేజీలో మా లెక్చరర్‌తో ప్రేమలో పడ్డాను. ఆయన చూడటానికి చాలా యంగ్‌గా, అందంగా ఉండేవారు. చదువులో నాకు ఎంతో సహాయం చేసేవారు. వైవా సమయంలో నన్ను ప్రశ్నలు అడిగేవాడు కాదు. రూమ్‌లో సరదాగా కబుర్లు చెప్పుకునేవాళ్లం. ఆయనే నా ఫస్ట్ లవ్. అయితే మా ప్రేమలో మేం ఎప్పుడూ హద్దులు దాటలేదు" అని తెలిపారు.ప్రస్తుతం ఆ లెక్చరర్‌కు వివాహం జరిగిందని, అయినా ఇప్పటికీ తనను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నారని ఆమె చెప్పుకొచ్చారు. తన ప్రేమ విషయంపై రాశీ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆది సాయికుమార్ హీరోగా 2021లో వచ్చిన 'శశి' చిత్రంతో రాశీ సింగ్ హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'భూతద్ధం భాస్కర్ నారాయణ', 'ప్రేమ్ కుమార్', 'ప్రసన్న వదనం' వంటి చిత్రాల్లో నటించి తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# 'నరసింహ' సీక్వెల్‌పై చర్చలు జరుగుతున్నాయన్న రజనీకాంత్



సూపర్ స్టార్ రజినీకాంత్ తన అభిమానులకు ఓ అదిరిపోయే శుభవార్త చెప్పారు. తన కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పడయప్ప' (తెలుగులో 'నరసింహ') చిత్రానికి సీక్వెల్ రాబోతోందని సంకేతమిచ్చారు. ఈ సీక్వెల్ కోసం కథా చర్చలు జరుగుతున్నాయని, అంతా అనుకున్నట్లు జరిగితే అభిమానులకు మరోసారి పండగలాంటి సినిమా అందిస్తానని స్పష్టం చేశారు. డిసెంబర్ 12న తన 75వ పుట్టినరోజు సందర్భంగా 'పడయప్ప' సినిమాను రీ-రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ది రిటర్న్ ఆఫ్ పడయప్ప' పేరుతో విడుదల చేసిన ఓ వీడియోలో రజనీ ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఇటీవల '2.0', 'జైలర్ 2' వంటి సీక్వెల్స్ వస్తున్నాయి. అలాంటప్పుడు 'పడయప్ప'కు రెండో భాగం ఎందుకు చేయకూడదని అనిపించింది" అని ఆయన తెలిపారు."తొలి భాగంలో నీలాంబరి (రమ్యకృష్ణ) వచ్చే జన్మలోనైనా పగ తీర్చుకుంటానని చెబుతుంది. అందుకే 'నీలాంబరి - పడయప్ప 2' అనే టైటిల్‌తో కథపై చర్చిస్తున్నాం. సినిమా బాగా వస్తే, అభిమానులకు మరో పండగే" అని ఆయన వివరించారు. ఈ చిత్రానికి అసలు నిర్మాతను, కథ అందించింది కూడా తానేనని రజనీ ఈ వీడియోలో వెల్లడించారు.'పడయప్ప' అనే టైటిల్ కూడా తనే సూచించానని రజనీకాంత్ తెలిపారు. "నేను ఆ టైటిల్ చెప్పగానే దర్శకుడు కేఎస్ రవికుమార్ ఆశ్చర్యపోయారు. ఈ పదం పాతగా అనిపిస్తోందని అన్నారు. కానీ, ఆ టైటిల్‌లో ఒక వైబ్రేషన్ ఉందని చెప్పి ఒప్పించాను" అని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రకటనతో 'నరసింహ' సీక్వెల్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'అఖండ-2' వివాదానికి శుభం కార్డు.. ఈ నెల 12న విడుదల!



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ-2: తాండవం' సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి. నిర్మాణ సంస్థల మధ్య తలెత్తిన వివాదం కారణంగా ఈ నెల 5న నిలిచిపోయిన ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలోకి రానుండటంతో బాలయ్య అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.14 రీల్స్, ఈరోస్ సంస్థల మధ్య వున్న ఆర్థిక వివాదం కారణంగా ఈ సినిమా విడుదల ఆగిపోయిన సంగతి తెలిసిందే. అయితే, సోమవారం రాత్రి ఈ రెండు సంస్థల ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఇరువర్గాలు ఒక అంగీకారానికి రావడంతో వివాదం ముగిసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని ఈరోజు ఉదయం 10:30 గంటలకు మద్రాస్ హైకోర్టుకు నివేదించి, సినిమా విడుదలకు అధికారిక అనుమతులు తీసుకోనున్నారు.వివాదం సద్దుమణగడంతో 'అఖండ-2' చిత్రాన్ని ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఒకరోజు ముందుగా అంటే ఈ నెల 11న ప్రీమియర్ షోలు ప్రదర్శించే అవకాశం కూడా ఉందని సమాచారం. న్యాయస్థానం నుంచి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే సినిమా ప్రమోషన్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఇది బాలయ్య అభిమానులకు నిజంగా గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

# ఎల్లలు దాటిన రామ్ చరణ్ క్రేజ్..

## ఇండియా వచ్చిన జపాన్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే ట్రీట్





మెగాపవర్ స్టార్ రామ్ చరణ్‌కు జపాన్‌లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయనపై ఉన్న అభిమానంతో కొందరు జపనీస్ ఫ్యాన్స్ ఏకంగా ఇండియాకే వచ్చారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్, ఈ విషయం తెలుసుకుని వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి సమయం గడిపారు.తనను చూసేందుకు ఎంతో దూరం నుంచి వచ్చిన అభిమానులను చరణ్ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. వారితో సరదాగా మాట్లాడటంతో పాటు ఫొటోలు కూడా దిగారు. అభిమానుల పట్ల ఆయన చూపిన ప్రేమ, గౌరవం, సింప్లిసిటీకి సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. చరణ్ తీరుపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.మరోవైపు రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం చిత్ర యూనిట్ త్వరలోనే ఢిల్లీకి వెళ్లనుంది. అక్కడ సినిమాకు అత్యంత కీలకమైన కొన్ని యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలను చిత్రీకరించడానికి దర్శకుడు బుచ్చిబాబు సాన భారీ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

# డాన్సర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో జాని మాస్టర్ భార్య విజయం





తెలుగు ఫిల్మ్ డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అర్ధాంగి సుమలత గెలుపొందారు. ఈ ఎన్నికల్లో ఆమె తన సమీప ప్రత్యర్థి జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌పై 29 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అసోసియేషన్‌లోని పలువురు సీనియర్, ప్రముఖ డాన్స్ మాస్టర్లు జోసెఫ్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, సుమలత ఒంటరిగా పోటీ చేసి గెలవడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.ఈ ఎన్నికల్లో మొత్తం 510 ఓట్లకు గాను 439 ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపు అనంతరం సుమలతకు 228 ఓట్లు, జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌కు 199 ఓట్లు, మరో అభ్యర్థి చంద్రశేఖర్‌కు 11 ఓట్లు లభించాయి. దీంతో సుమలత అధ్యక్షురాలిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శేఖర్ మాస్టర్, భాను మాస్టర్, రఘు మాస్టర్ వంటి పలువురు ప్రముఖ కొరియోగ్రాఫర్లు జోసెఫ్‌కు బహిరంగంగా మద్దతు తెలిపారు. నటి సృష్టి వర్మ సైతం జోసెఫ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.

అయితే, డాన్సర్లలో ఎక్కువ మంది సుమలత వైపే మొగ్గు చూపారు. గతంలో తాను పోటీ చేస్తే అనవసర వివాదాలు, అడ్డంకులు సృష్టిస్తారనే ఉద్దేశంతో జానీ మాస్టర్ ఈసారి తన అర్ధాంగి సుమలతను అధ్యక్ష బరిలో నిలిపినట్లు ప్రచారం జరిగింది. సీనియర్లంతా ఒకవైపు ఉన్నా, ఎలాంటి గ్రూపుల మద్దతు లేకుండా సుమలత సాధించిన ఈ విజయం అసోసియేషన్‌లో కొత్త మార్పులకు సంకేతమని పలువురు భావిస్తున్నారు.

# ప్రపంచాన్ని చుట్టేయండి

## : స్ఫూర్తిదాయక సందేశంతో రష్మిక కొత్త ఫొటోలు



ప్రముఖ నటి రష్మిక మందన్న తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులకు తన తాజా ట్రిప్ విశేషాలను పంచుకున్నారు. అందమైన ఫోటోలతో పాటు జీవితంపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. తెల్లటి దుస్తులు ధరించి, తలలో తెల్లటి పువ్వు పెట్టుకున్న ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. "ప్రపంచాన్ని చుట్టేయండి. అన్వేషించండి. తప్పులు చేయండి, మిమ్మల్ని మీరు క్షమించుకోండి. ప్రేమించండి. బిగ్గరగా నవ్వండి. సంతోషంగా జీవించండి. మీ జీవితాన్ని, ఇతరులను, మిమ్మల్ని మీరు గౌరవించుకోండి. దయతో ఉండండి" అంటూ తన ఫ్యాన్స్‌కు స్ఫూర్తినిచ్చారు.ఇటీవల రష్మిక నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రశంసలు కురిపించారు. సినిమాలోని ఒక కీలక సన్నివేశాన్ని షేర్ చేస్తూ "తప్పక చూడాల్సిన సినిమా" అని పేర్కొన్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ డ్రామాలో రష్మిక నటనకు విమర్శకుల నుంచి మంచి మార్కులు పడ్డాయి. రష్మిక అప్పుడప్పుడు తన పోస్టులతో అభిమానులను ఆలోచింపజేస్తుంటారు. కొన్ని రోజుల క్రితం 'ఫెమినిన్ ఎనర్జీ' గురించి ఆమె చేసిన పోస్ట్ కూడా బాగా వైరల్ అయింది. మహిళలు ఒకరికొకరు తోడుగా నిలిస్తే అద్భుతాలు చేయగలరని, వారి శక్తి అన్‌స్టాపబుల్ అని ఆమె ఆ పోస్టులో అభిప్రాయపడ్డారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613